సాగర్ చేరుకున్న జమ్ము కశ్మీర్ హైకోర్టు చీఫ్ జస్టిస్

జడ్జి రబస్టీన్‌కు పూల మొక్క ఇచ్చి స్వాగతం పలుకుతున్న డీటీ శరత్‌చంద్ర

నందికొండ, జనవరి 10 : నాగార్జున సాగర్‌లో పర్యాటక ప్రాంతాల సందర్శన కోసం జమ్ము కశ్మీర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ తసి రబస్టీన్ కుటుంబ సభ్యులతో బుధవారం రాత్రి నందికొండకు చేరుకున్నారు. వారికి స్థానిక హిల్‌కాలనీలోని విజయ్ విహార్‌లో డిప్యూటీ తాసీల్దార్ శరత్‌చంద్ర పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. గురువారం నందికొండలోని నాగార్జునకొండ, బుద్ధవనం సందర్శించనున్నారు. విజయవిహార్ మేనేజర్ ఎల్ల స్వావి, నిడమనూరు కోర్టు సిబ్బంది కాలిక్, ఎస్ఐ సంపత్‌గౌడ్, టూరిజం గైడ్ సత్యనారాయణ ఉన్నారు.

గిరిజనుల అభ్యున్నతి కోసమే 'గిరి వికాస్'

- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి


తేనేపల్లి తండాలో బోర్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, జనవరి 10: గిరిజనుల అభ్యున్నతి కోసమే గిరి వికాసం పథకమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తేనేపల్లి తండా, తేనేపల్లి గ్రామాల్లో డీఆర్‌డీఏ జియాలజిస్టు ఈసం నాగరాజు ఆధ్వర్యంలో గిరి వికాస్ పథకం కింద మం జూరైన 17 బోర్లను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గిరిజనులు తమకున్న మెట్ట భూములను వర్షాధారం పైననే ఆధారపడకుండా ఉండడానికి ప్రభుత్వం ఉచితంగా బోర్లు వేయించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు తగుళ్ల సర్వ య్య, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మా జీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్, సర్పంచులు మారం కౌసల్యాభాస్కర్‌రెడ్డి, చనమల్ల రజితా ప్రతాప్‌రెడ్డి, వడిత్య రజితానాగరాజు నాయక్, వడిత్య నర్సింహనాయక్, వడిత్య యాద గిరి నాయక్, వడ్త్యా జవహర్‌లాల్ నాయక్, నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, బల్గూరి నగేశ్,షేక్ సయ్యద్‌మియా, షేక్ మద ర్‌షా,జి.కిరణ్,తగుళ్ల యాదయ్య, కుప్ప అమ రేందర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూ నాయక్

దేవరకొండరూరల్, జనవరి 10 : ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. మండలంలోని ముదిగొంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ జాన్‌యాదవ్, జాలె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ జీవన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పొలంలో స్తంభం తొలగించ లేదని రైతు ఆత్మహత్యాయత్నం

పెద్దవూర,జనవరి 10 : తన పొలంలోవిద్యుత్ అధికారులు స్తంభం తొలగించకపోవడంతో మనస్తాపంతో గిరిజన రైతు ఆత్మాహత్యకు యత్నించాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కేకే తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బాసోనిబావి తండాలో మంగళవారం సాయంత్రం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రమావత్ బల్లు తనకున్న రెండు ఎకరాల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే తన పొలం పక్కనే ఉన్న బనావత్ స్వామి ఇటీవల తన పొలం బోరు వేయించాడు. స్వామి విద్యుత్ సరఫరా కోసం ఆర్జీ పెట్టుకోవడంతో ట్రాన్స్ ఫార్మర్ మంజూరైంది. సదురు కాంట్రాక్టర్ స్వామి పొలంలో విద్యుత్ సరఫరా చేయడానికి బల్లు పొలం మధ్యలో నుంచి 11 కేవీ లైన్ తీయడంతో కోసం స్తంభాలు పాతాడు. దాంతో బల్లు తన పొలం మధ్యలో నుంచి 11 కేవీ లైన్ వేస్తే భవిష్యత్‌లో ప్రమాదం ఏర్పడుతుందని పొలం గెట్టు నుంచి లైన్ వేయాలని విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్‌కు విన్నవించాడు. వారు ఎంత చెప్పినా వినకపోవడంతో రమావత్ బల్లు విసుగు చెంది మనస్తాపంతో మంగళవారం సా యంత్రం పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హాలియాకు తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ అజ్మీర రమేశ్ తెలిపారు.

చట్ట ప్రకారమే లైన్ వేస్తున్నాం

విద్యుత్ చట్టం ప్రకారమే రమావత్ బల్లు పొలం నుంచి 11 కేవీ లైన్ తీసున్నాం. రైతులు విద్యుత్ సరఫరా కోసం పెట్టుకున్న ఆర్జీని పరిశీలించి అంచనా వేసిన తర్వాతనే లైన్ మంజూరు చేశాం. ఒక్క రైతు కోసం 11 కేవీ లైన్ మార్చడం వల్ల సరఫరాలో అంతరాయం కలుగడంతో పాటు భవిష్యత్‌లో ప్రమాదం ఉంటుంది. బల్లు తన పొలం నుంచి లైన్ తీస్తున్నామని, అర్థం చేసుకోకపోవడం వల్ల సమస్య ఏర్పడింది.

– దాసయ్య, ఏఈ ,పెద్దవూర

నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 10 : నార్కట్‌పల్లి మండలం 220/132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు, 132 కేవీ రీప్లేస్‌మెంట్ కారణంలో 3 ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపి వేసి సింగిల్ ఫేస్‌లో సరఫరా చేయనున్నట్లు ఎస్ఈ చంద్ర మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ మండలం, తిప్పర్తి, చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూరు, మునుగోడు, గట్టుప్పల్, మాడ్గులపల్లి పరిధిలోని వ్యవసాయ మోటర్లకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేజ్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సహకరించాలని కోరారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య


మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య

చౌటుప్పల్, జనవరి 10 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించిన పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో బుధవారం ఆయన మాట్లాడారు. నక్కల గండి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గానికి సాగు నీరు అందించాలన్నారు. అయోధ్యరాముడి అక్షింతల పేరుతో బీజేపీ మతోన్మాద రాజకీయాలను ప్రజలపై రుద్దుతూ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, నాయకులు కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, బట్టుపల్లి అనూరాధ, కల్లూరి మల్లేశం, మంగ నర్సింహులు, దోనూరి నర్సిరెడ్డి, మేక అశోక్‌రెడ్డి, పాండు, కృష్ణారెడ్డి, పాషా, నర్సింహ, సైదులు, అరుణ్ కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మూతపడిన హాస్టళ్లను తెరిపించాలని కలెక్టర్‌కు వినతి

రాజాపేట, జనవరి 10 : మండల కేంద్రంతోపాటు పారుపల్లి గ్రామంలో మూతపడి నిరుపయోగంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ హనుమంతు జె.జండగేకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, నాయకులు ఇంజ నరేశ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, జనవరి 10 : కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో నిరాశ చెంద వద్దన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలన్నారు. తాను మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచి అనంతరం ఈ ప్రాంతం అభివృద్ధికి రూ. 570 కోట్లు నిధులు మంజూరు చేయించినానని ప్రస్తుత ఎమ్మెల్యే అ నిధులు ఈ ప్రాంతం అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో బెల్టు షాపులు మూసి వేయిస్తానని చెప్పిన ప్రస్తుత ఎమ్మెల్యే మాటలను స్వాగితిస్తున్నాను. బెల్టు షాపులు మూసి వేయడానికి సమాచారం ఇచ్చిన వ్యక్తికి తానే స్వయంగా రూ.2 వేలు పారితోషికం ఇస్తానన్నారు. 2003 నుంచి ఉద్యమంలో పని చేశానని, ఓటమికి నిరాశ పడేది లేదన్నారు. 2009 ఎన్నికల్లో ఓడిపోయిన 2014 గెలిచాను, 2018 ఎన్నికల్లో ఓడిపోయిన 2023లో ఉప ఎన్నికల్లో గెలిచాను. ఇప్పుడు ఓడిపోయిన మళ్లీ గెలుస్తానని కార్యకర్తలను ఉత్సాహ పర్చిచారు. నా బలం,బలగం మీరేన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీశ్, ఎంపీటీసీలు పోలగోని విజయ లక్ష్మీసైదులు గౌడ్, ఈద నిర్మలాశరత్‌బాబు, బొల్గూరి లింగయ్య, చెరకు కృష్ణయ్య, ఏరుకొండ శ్రీనువాస్, గ్రామపంచాయతీ కో–ఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహగౌడ్, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచులు ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

వట్టిపల్లి సర్పంచ్ కుటుంబానికి కూసుకుంట్ల పరామర్శ

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి సర్పంచ్ కల్లు స్వాతీనవీన్‌రెడ్డి తల్లి కల్లు జయమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నల్లగొండ మున్సిపల్ తాత్కాలిక చైర్మన్‌గా అబ్బగోని రమేశ్

అబ్బగోని రమేశ్‌గౌడ్

నీలగిరి, జనవరి 10 : నల్లగొండ మున్సిపల్ తాత్కాలిక చైర్మన్‌గా అబ్బగోని రమేశ్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై అవిశ్వాసంలో తన పదవి కోల్పోవడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న అబ్బగోని రమేశ్‌ను ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమిస్తూ కలెక్టర్ ప్రకటన చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు అభినందించి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

ఆన్‌లైన్ డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

నార్కట్‌పల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హరిచందన

నార్కట్‌పల్లి/ చిట్యాల జనవరి 10: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ హరిచందన అన్నారు. నార్కట్‌పల్లి, చిట్యాల ఎంపీడీఓ కార్యాలయాల్లో బుధవారం డాటా ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించారు. మండల వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు క్రమం తప్పకుండా పారదర్శకంగా ఆ న్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ చేయడంతో పాటు వాటి సమాచారం గోప్యంగా ఉంచాలన్నారు. డా టా ఎంట్రీ చేస్తున్న క్రమంలో ఏమైనా సమస్యలు ఉనాన్నయా అని ఆపరేటర్లను అడిగి తెలు సుకున్నారు. మండలంలో మొత్తం 16, 899 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మండల స్పెషల్ అధికారి వెంకయ్య, ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ ఉన్నారు.

నీలగిరి : ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తు వివరాలను ఆన్‌లైన్‌లో క్షుణ్ణంగా నమోదు చేయాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డుల నుంచి సుమారు 40,023 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందుకు వార్డుకు ఒకటి చొప్పున కంప్యూటర్‌ను ఏర్పాటు చేసి దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నట్లు చెప్పారు. మూడు రోజుల్లో 19, 992 దరఖాస్తులు ఆన్‌లై న్ చేసినట్లు పేర్కొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

కట్టంగూర్ : స్థానిక ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఎంపీడీఓ పోరెళ్ల సునీత బుధవారం పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తులోని వివరాలను తప్పులు లేకుండా శుక్రవారం లోపు పూర్తి చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఆమె వెంట ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, చింతమల్ల చలపతి, కడెం రాంమోహన్ ఉన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి : డీఈఓ భిక్షపతి

మాడ్గులపల్లి, జనవరి 10: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతిని, రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తూ.చ తప్పకుండా పాఠశాలల్లో అమలు చేయాలన్నారు.

'హిట్ అండ్ రన్' జీఓను రద్దు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ఈదులగూడెం చౌరస్తా వద్ద ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 10: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'హిట్ అండ్ రన్' జీఓను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక ఈదులగూడెం చౌరస్తాలో బుధవారం మిర్యాలగూడ రైస్ మిల్ డీసీఎం డ్రైవర్ యూనియన్ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని వారికి మద్దతు పలికి మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన జీఓతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జీఓను వెంటనే రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేశ్, రామ్మూర్తి, నాగటి జోసెఫ్, అనంతుల రాజేశ్, పుట్టల బాబు, జాగటి సైదులుబాబా, కొరటికల్ రవి, అభినవ్ పాల్గొన్నారు.

ఐఎంఏ భవన్‌లో సంక్రాంతి వేడుకలు

సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న వైద్యులు

నీలగిరి, జనవరి 10 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఐఎంఏ భవన్‌లో బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెటూరు వాతావరణం తలపించేలా ఐఎంఏ ప్రాంగణం తీర్చిదిద్దారు. డాక్టర్ల కుటుంబ సభ్యులు స్వీట్లు పంచుకున్నారు. ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి చేసుకునే పండగ సంక్రాంతి అని వర్ణించారు. కార్యక్రమంలో డాక్టర్లు రమేశ్, ప్రవీణ్, రాజేశ్వరి, ఏవీశ్రీనివాసరావు, విశ్వజ్యోతి, వినోద్, విజయకుమార్, లీలావతి, అరుంధతి, గుమ్మి శ్రీకాంత్ రెడ్డి, హేమలత, గోపాల్ రెడ్డి, మూర్తి, సత్యశ్రీ, సురేశ్ కుమార్, సుబ్బారావు, గౌరీ శ్రీ, సుధాకర్, డి.శ్రీనివాస్, విశ్వకర్‌రెడ్డి, రితేశ్, లావణ్య, వినయ్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, తేజస్వి, ప్రజ్ఞ, సంధ్య, చంద్రమౌళి, త్రివేణి, దేవకి, మమత, పుష్పడానియల్, ప్రనూష, శశాంక, మౌనిక, కవిత , ప్రశాంత్, నగేశ్, అనూష పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా

శాలిగౌరారం, జనవరి 10: శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు తన పదవికి బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తానే స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్‌కు కూడా తెలియపర్చినట్లు శేఖర్ బాబు తెలిపారు.

ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల కార్యవర్గం

కట్టంగూర్, జనవరి 10 : ఉపాధిహామీ మండల క్షేత్ర సహాయకుల కొత్త కమిటీని బుధవారం కట్టంగూర్‌లో ఏపీఓ కడెం రాంమోహన్ సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా పొడిచేటి నిర్మల, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా ఊట్కూరి సతీశ్, కోశాధికారిగా గద్దపాటి స్వాతిను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్థిక సాయం

చిట్యాల, జనవరి 10 : చిన్నకాపర్తికి చెందిన రామాంజనేయ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యుడు రుద్రారపు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అసోసియేషన్ బాధ్యులు బుధవారం వెంకన్నను పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాలకూరి రాకేశ్, మెట్టు నాగశంకర్, నందిపాటి మహేశ్ వీరమల్ల బాలరాజు, లోడే రవి తేజ, పాలకూరి రాముపాల్గొన్నారు.

వాసవీ క్లబ్ కొత్త కార్యవర్గం

నియామక పత్రాలను అందజేస్తున్న వెంకటేశ్వర్లు సతీశ్,

చిట్యాల, జనవరి 10 : వాసవీ క్లబ్ లెజెండ్ చిట్యాల, వాసవీ క్లబ్ వనితా చిట్యాల కొత్త కమిటీని బుధవారం చిట్యాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. వాసవీ క్లబ్ లెజెండ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా ప్రొద్దటూరి శ్రీనివాసులు, మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనితా క్లబ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా వనమా హైమావతీవెంకటేశ్వర్లు, వనమా మౌనికాప్రవీణ్, కోశాధికారిగా పోలా సరితానవీన్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వీరెల్లి సతీశ్, జోన్ చైర్మన్ గుండా శ్రీధర్ ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, శ్రీ కనకదుర్గ దేవాలయం చైర్మన్ శీలా సత్యనారాయణ, వాసవీ క్లబ్ మాజీ ఆర్‌సీ బుస్సా శ్రీనివాసు పాల్గొన్నారు.

పవన్ మోటర్స్‌లో రికార్డుల స్థాయిలో కార్ల విక్రయాలు


సంబురాల్లో పాల్గొన్న ఎండీ చంద్రపవన్

నల్లగొండ రూరల్,జనవరి 10 : నల్లగొండ పట్టణంలోని మారుతి సుజికి పవన్ మోటర్స్ లో డిసెంబర్‌లో 400 కార్లకు పైగా విక్రయించారు. దాంతో ఆ సంస్థలో బుధవారం రికార్డ్ బ్రేకింగ్ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్రపవన్‌రెడ్డి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2011 లో నల్లగొండ బ్రాంచీ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, బీ.హెచ్.ఓ రవిరెడ్డి, ఎం.ఓ కీర్తిరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు : సర్పంచ్ రేణుక


శాలిగౌరారం: బైరవునిబండలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రేణుక

శాలిగౌరారం, జనవరి 10 : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ దండ రేణుకాఅశోక్‌రెడ్డి అన్నారు. ఉమామహేశ్వర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బైరవునిబండ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరును తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శాలిగౌరారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, పినికేశి పుల్లారెడ్డి, శంభయ్య, చెరుకు వెంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అటవీ భూముల పరిశీలన


అటవీ భూములను పరిశీలిస్తున్న అధికారులు

చందంపేట, జనవరి 10: మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లికి సంబంధించి అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న లిఫ్ట్ ప్రాంతాలను బుధవారం అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీధర్‌రావు మాట్లాడుతూ పొగిళ్ల అటవీ ప్రాంతంలో చేపడుతున్న లిఫ్టలో ఏ మేరకు అటవీ శాఖ భూములు కోల్పోతున్నారో గుర్తించి హద్దులను ఏర్పాటు చేసినట్లు తెలపారు. ఈ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సర్వే పనులను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లి, రేకుల వలయం, పాత కంబాలపల్లి, అటవీ ప్రాంతాల్లో చేపడుతున్న పనులను సైతంపరిశీలించారు. లిఫ్ట్ పనులు పూర్తయితే కంబాలపల్లి, పొగిళ్ల ప్రాంత పరిధిలోని భూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. ఆయన వెంట అటవీ శాఖ డీఎఫ్ఓ రాజశేఖర్, ఎఫ్‌డీఓ సర్వేశ్వర్, ఎఫ్ఆర్ఓ భాస్కర్ రావు, ఏఈఈ శివరాం, ఫయాజ్, బీట్ అధికారులు ఉన్నారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనం


ఉద్యోగులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడటౌన్, జనవరి 10 : స్థానిక ఆర్టీసీ డిపోలో బుధవారం ఉద్యోగులకు వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమైన మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి ఆర్టీసీ కార్మికుల కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఎం బొల్లెద్దుపాల్ పాల్గొన్నారు

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

గుర్రంపోడ్/నేరేడుగొమ్ము(చందంపేట)/ త్రిపురారం,జనవరి 10 : మోడల్ స్కూల్‌లో 6,7,8,9,10 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేరేడుగొమ్ము, గుర్రంపోడ్, త్రిపురారం మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు సుజాత, అపర్ణ, నిర్మల బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 6వ తరగతిలో పూర్తిస్థాయి సీట్ల భర్తీకి 7,8,9,10 వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. ఈ నెల 12వ నుంచి ఫిబ్రవరి 22వ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహిస్తారని వివరించారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10 వ తరగతి వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపా రు. జనరల్ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ విద్యార్థులకు రూ.125 అడ్మిషన్ ఫీజు ఉంటుందని చెప్పారు. హాల్‌టికెట్స్‌ను ఏప్రిల్ 1 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో దరఖాస్తుకు గడువు పెంపు

హాలియా: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు ఈ ఈనెల 20 వరకు పొడిగించినట్లు హాలియా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదవుతున్న వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ నెల 20వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

12న ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

చిట్యాల,జనవరి 10: ఉపాధి హామీ పథకం కింద 2022–23వ సంవత్సరంలో చేపట్టిన పనులపై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉదయం 10.30 గంటలకు ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లాజర్ బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

కొండమల్లేపల్లి, జనవరి 10: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 22న నిర్వహించిన 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు శ్రీపతిరావు సొంత ఖర్చులతో బుధవారం నగదు అందజేశారు . మొదటి బహుమతి బొడ్డుపల్లి స్పందనకు రూ.1000, ద్వితీయ బహుమతిగా బి. పవన్‌కు రూ. 500 బహుమతిగా ఇవ్వగా పాఠశాల హెచ్ఎం చేరుపల్లి శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎబినైజర్, కోర్ర లోక్యానాయక్, సూర్య, సైదానాయక్, నాగేంద్రమ్మ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ

కేతేపల్లి, జనవరి 10 : మండలంలోని కొత్తపేట, చెర్కుపల్లి గ్రామాల్లో బుధవారం అయోధ్య రాముడి అక్షింతలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకుల ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు బచ్చు జానకీరాములు, చినబొస్కో ప్రసాద్, రాములుగౌడ్ పాల్గొన్నారు.

అనుముల ఎంపీడీఓ అజ్మీర దేవిక



హాలియా,జనవరి 10 : అనుముల మండల ఎంపీడీఓగా అజ్మీర దేవిక బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పీఏపల్లి మండల ఎంపీడీఓగా పనిచేస్తూ అనుముల మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న గోళ్ల లక్ష్మి పెద్దవూర మండలానికి బదిలీపై వెళ్లారు.

ఆత్మకూర్(ఎం)లో 14నుంచి గ్రామీణ క్రీడోత్సవాలు

ఆత్మకూరు(ఎం), జనవరి 10 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి 16వరకు నిర్వహించనున్న గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం శంతన్‌రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ కోరారు. క్రీడల ప్రచార కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, చెస్‌తోపాటు 14న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.